## నాలుగేండ్లలో అద్భుతంగా పట్టణం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్


- మంత్రి సహకారంతో మారిన పట్టణ రూపురేఖలు
- ప్రజల చిరుకాల కోరిక రోడ్ల విస్తరణ 85 శాతం పూర్తి చేశాం
- రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు
- మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి,అక్టోబర్ 30: గడిచిన నాలుగేండ్లలో పట్టణాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో అనేక రకాల నిధులతో అద్భుతంగా తీర్చిదిద్దామని మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో వార్డు కౌన్సిలర్లతో కలిసి గట్టుయాదవ్ పట్టణాభివృద్ధి విషయాలను వెల్లడించారు. నాలుగేండ్లుగా విన్నూత రీతిలో ఎన్నడూ ఏవరూ చేయలేనంత అభివృద్ధిని మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 33 వార్డుల్లో దాదాపు రూ.75.50 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. రూ.20 కోట్లతో పట్టణంలో నలుదిక్కుల ఉన్న చెరువులను ట్యాంక్‌బండ్‌లుగా, అన్యాక్రాంతమైన పార్కులను సుందరీకరించడం జరిగిందన్నారు. అర్హులైన 8,968 మంది వృద్ధులకు ఆసరా పింఛన్లు అందిస్తున్నామన్నారు. అలాగే పట్టణంలో దాదాపుగా 1800 మందికి షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను అందజేశామని పేర్కొన్నారు.పట్టణ ప్రజల 30 ఏండ్ల చిరకాల కోరికగా మిగిలిన రోడ్ల విస్తరణను మున్సిపాలిటీ ద్వారా రూ.49కోట్లతో 85 శాతం పూర్తి చేశామని పేర్కొన్నారు. అలాగే సెంట్రల్ లైటింగ్ కోసం మరో రూ.6 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. పట్టణంలో ఇంటి నిర్మాణాల కోసం టీఎస్ పాస్ ద్వారా 2 వేలకు పై దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతి ఇచ్చామని పేర్కొన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజ్‌లను పెద్ద మొత్తంలో పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలోనే 10 వ స్థానంలో నిలిచామన్నారు.వీటితో పాటు మరెన్నో వైకుంఠధామం, డంపింగ్ యార్డు, సైడ్ వే మార్కెట్, సమీకృత మార్కెట్, టౌన్ హాల్ ,ఎనిమల్ కేర్ సెంటర్, చిన్నారులకు ఆనాథ శ్రమం, అలాగే మూడు హైలెవల్ బ్రిడ్జిలు పాలిటెక్నిక్ భవనం ఎదుట జంక్షన్ గార్డెన్ మొదలైనటువంటి మున్సిపాలిటీ ద్వారా చేపట్టామని పేరర్కొన్నారు. వీటిన్నింటికి మంత్రి సహకారం ఎంతగానో ఉందన్నారు. కేవలం ఈ నాలుగేండ్లలో పట్టణానికి కావాల్సినని సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మంత్రి సహకారంతో కేవలం నాలుగేండ్లలో పూర్తి చేసుకున్నాం, మరోసారి ఈ ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగన్నయాదవ్, సమద్, బీఆర్‌ఎస్ నాయకుడు రహీం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఆగిపోవద్దు

- నిరంజన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలి
- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి
- పాతపల్లిలో జోరుగా

ఎన్నికల ప్రచారం



పాతపల్లిలో కారు గుర్తుకు ఓటెయ్యమని మహిళను అడుతుగుతున్న వాసంతి

పెబ్బేరు, అక్టోబర్ 30: వనపర్తి నియోజకవర్గం స్వాతంత్ర్యం వచ్చాక ఇంతటి అభివృద్ధి ఎరుగదని.. ఇది ఇలాగే కొనసాగాలంటే మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి కోరారు. పెబ్బేరు మండలం పాతపల్లిలో సోమవారం ఆమె ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కనీవినీ ఎరుగుని పనులు పూర్తి చేసిన ఘనత నిరంజన్‌రెడ్డిదేనని, ధారావాహికంగా కొనసాగుతున్న పనులు మధ్యలో ఆగిపోకూడదని ఆమె చెప్పారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందుకు నడిపించి రాష్ట్రంలోనే నెంబర్‌వన్ స్థానానికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. అందుకే మళ్లీ ఎన్నికల బరిలోకి దిగిన ఆయనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. గతం కంటే అధిక మెజారిటీ ఇచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వాసంతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, పెబ్బేరు మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాములు, నాయకులు విశ్వరూపం, వెంకటేశ్, సాయినాథ్, గోపిబాబు, రాజశేఖర్, గోవిందు, వెంకటయ్య, రాజవర్ధన్‌రెడ్డి, నగేశ్, కరుణాకర్, సందీప్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి, భారతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### మద్దిగట్లలో సింగిరెడ్డి వాసంతి ప్రచారం



పాతపల్లిలో ఎన్నికల ప్రచారంలో సింగిరెడ్డి వాసంతి

పెద్దమందడి, అక్టోబర్ 30: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. సోమవారం మండలంలోని మద్దిగట్ల, మోజర్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతికి గ్రామాల మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో ఆమె మాట్లాడుతూ వనపర్తి నియోజవకర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల సంఘం డైరెక్టర్ నాగేంద్రంయాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా ఇంటింటి ప్రచారం

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని మామిడిమాడలో సర్పంచ్ మోహన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలంగాణ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సీఎం కేసీఆర్ సహకారంతో వనపర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఖిల్లాకు కృష్ణా జలాలను తీసుకొచ్చి బీడుభూములను సాగులోకి తీసుకొచ్చారన్నారు. అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని ఖిల్లా ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. మంత్రి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గోపాల్, బాల్‌లింగం, నాగరాజు, కార్యకర్తలు తతదితరులు ఉన్నారు.



మామిడిమాడలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

## జీవాలకు టీకాలు



జీవాలకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

పెద్దమందడి, అక్టోబర్ 30: మంలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం మూగజీవాలకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో మార్పులకు గొర్రె, మేకలకు పుర్రు రోగం సోకేందుకు అవకాశం ఉందని, ముందుజాగ్రత్తతోనే టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 20 వరకు మం డలంలో టీకాలు వేస్తా మన్నారు. మొదటి రోజు సోమవారం మొత్తం 2,344 జీవాలకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో జేవీవో జగదీశ్‌కుమార్, గోపాలమిత్రలు రవి, రఘు, జీవాల కాపరులు పాల్గొన్నారు.

# ప్రసవానంతర మానసిక సమస్యలపై అవగాహన ఉండాలి

- డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్




మానసిక వ్యాధుల పై నిర్వహించిన ఓరియేంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో

వనపర్తి,అక్టోబర్ 30: గర్భిణులకు ప్రసవానంతరం వచ్చే మానసిక సమస్యలపై వైద్యులు పూర్తి అవగాహన కలిగిండాలని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ తెలిపారు. సోమవారం జిల్లా వైద్యారోగ్యశాఖ సమావేశ మందిరంలోని నిర్వహించిన ఓరియెంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భ సమయంలో , ప్రసవానంతరం ఒక వారంలోగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఇవి కొందరిలో తీవ్ర రూపందాల్చవచ్చునన్నారు. చాలామందిలో అసలు మానసిక సమస్యలున్నాయన్న విషయమే గుర్తించలేకపోవడం జరగవచ్చునన్నారు. ప్రసవానంతర కాలంలో డిప్రెషన్, ఆందోళన బరువుతో బిడ్డలు పుట్టడం, నెలల నిండకుండా పుట్టడం, ప్రసూతి,ఆరోగ్య సంరక్షణ సేవలు సరిగ్గా వినియోగించుకోకపోవడం, శిశువు అభివృద్ధి సరైన విధంగా లేకపోవడం, అభివృద్ధి సరైన విధంగా జరగకపోవడం, వరుసగా ఒకే రకమైన బిడ్డలు పుట్టడం ఆడ, మగ వైవాహిక వైరుద్యాలు కలిగి ఉండటం, గృహ హింస వంటివి, మానసిక ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణాలుగా తెలపడం జరిగిందన్నారు. సమస్యలను ప్రాథమిక దశలోనే వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు గుర్తించి సైకియాట్రిక్ ద్వారా చికిత్సను అందించే విధంగా చూడాలన్నారు.

### ప్రైవేట్ నర్సింగ్ హోం తనిఖీ..

జిల్లాలోని సుధా నర్సింగ్‌లో డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులకు సూచనలు చేస్తూ ప్రైవేట్ దవాఖానలో కూడా ఎక్కువగా నార్మల్ డెలివరీలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే గర్భనిర్ధారణ పరీక్షలను చేపట్టరాదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంజుల, డీడీఎం వెంకటకృష్ణారెడ్డి, మానసికవైద్యులు అంబుజా, జిల్లాలోని వైద్యాధికారులు,సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.